PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 30-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 119 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


## విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం:

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



- విద్యే కీలకం: అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని, యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.
- మౌలిక సదుపాయాల కల్పన: పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంక ఉన్నత పాఠశాలలో రూ. 18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్‌లను ఆమె ప్రారంభించారు. వీటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహకారం అందించింది.
- తీరప్రాంత యువతకు సూచన: తీరప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి సేవ చేయాలని కోరారు. తీరప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

నరసాపురం: విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఆమె పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని నిర్మలా సీతారామన్ కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకెళ్తూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ నిర్వహించిన 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని నిర్మలా సీతారామన్, ఇతర నేతలు, అధికారులు వీక్షించారు.

## 2025లో భారత్

### గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ



'మన్‌కీ బాత్' కార్యక్రమం 129వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం గర్వించదగిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని.. దేశ భద్రతపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని పేర్కొన్నారు. పేజి 2లో

### జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు.

పేజి 2లో

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం



2లో

- అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు.

## నీటిపారుదలశాఖ అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

### శాసనసభ సమావేశాల ముందు కీలక భేటీ



- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు హాజరు
- నదీ జలాల వాటాపై చర్చ
- ఏపీతో జల వివాదాలపై ఆరా
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ప్రత్యేక ద‌ృష్టి
- ప్రాజెక్టుల పురోగతిపై వివరాల సేకరణ
- గురువారం ప్రజెంటేషన్‌పై చర్చ

హైదరాబాద్: రేపటి నుంచి తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై సమీక్ష చేపట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు ఈసమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై విస్త‌ృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర?యాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై ద‌ృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిరయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు..

## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి



భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మిగతాది 2లో

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక



పేజి 2లో

హైదరాబాద్: అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని..

## జీహెచ్ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!




2లో

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన



మిగతాది 2లో

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు



హైదరాబాద్: శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే.. కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు నిర్వహించిందన్నారు.

పేజి 2లో

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి



2లో

## ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం



2లో

# సంపాదకీయం

## జాతికి తలవంపులు తెచ్చే మాటలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి స్థానంలో కక్షలు, కార్పణ్యాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారం కోల్పోవడానికి స్వయంకృతాపరాధమే కారణమన్న వాస్తవాన్ని విస్మరించి రాజకీయ ప్రత్యర్థులపై కక్షలు పెంచుకుంటున్నారు. రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం అవుతున్నా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు అక్కడా ఇక్కడా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ రాజకీయ రొచ్చులో రెండు రాష్ట్రాల ప్రజల సఖ్యత మాత్రం పదిలంగా ఉండటం గమనార్హం! గత ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. వారు ఇరువురూ అధికారంలో ఉన్నప్పుడు సఖ్యతతో మెలిగారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య కూడా సఖ్యత ఉంది. అయితే అధికారం కోల్పోయిన పార్టీలు అసహనంతో రగిలిపోతున్నాయి. ఇటు కేసీఆర్ అండ్ కోకు, అటు జగన్ అండ్ కోకు ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల పొడ గిట్టడం లేదు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులపాల్జేయడానికి కేసీఆర్ అండ్ కో%–%జగన్ అండ్ కో ఒకరికొకరు ఆదర్శంగా మెలుగుతుండటం విశేషం. నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యమేలిన ముతక భాష ఇప్పుడు తెలంగాణలోకి కూడా దిగుమతి అయింది. రప్పా రప్పా నరుకుతామని జగన్‌రెడ్డి మొదలెట్టిన రణన్నినాదాన్ని ఇప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా అందిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దునుమాడారు. రేవంత్‌రెడ్డి సైతం నేను తక్కువ తిన్నానా అంటూ దుమ్మెత్తిపోశారు. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురూ భాష విషయంలో హద్దులు మీరారు. రెండేళ్లుగా చప్పుడు లేకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగంలోకి దిగబోతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఉన్నట్టుండి కేసీఆర్ క్రియాశీలం ఎందుకయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీయడం మొదలుపెట్టారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ ముడి సరుకుగా మార్చుకొని తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లవుతోంది. ఇప్పుడు కూడా తెలంగాణ వాదం పనిచేస్తుందా? తెలంగాణపై బీఆర్‌ఎస్‌కు మాత్రమే హక్కులు ఉన్నాయా? కాంగ్రెస్, బీజేపీలకు హక్కులు లేవా? ఆ పార్టీల నాయకులు తెలంగాణ వారు కాదా? కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ తెలంగాణ హక్కులను పణంగా పెడతాయా? వంటి ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేడి పుట్టించడానికి వెనుక ఉన్న కారణాల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగే వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. అయితే బీఆర్‌ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఈ ఉప ఎన్నికలో కోల్పోయింది. దీంతో బీఆర్‌ఎస్ శ్రేణులు కొంత డీలా పడ్డాయి. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార మార్పిడి జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. దీంతో తాను మౌనంగా ఫాంహౌజ్‌కే పరిమితమైతే పార్టీ శ్రేణులు నీరసపడతాయని కేసీఆర్ భావించి ఉండవచ్చు. తాను బయటకు రావాలంటే ఏదో ఒక రాజకీయ అంశం కావాలి కనుక, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తన గురువైన చంద్రబాబు మెప్పు పొందడానికి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ అండ్ కో ఆరోపించడం ప్రారంభించారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా చంద్రబాబును తెర మీదకు తెచ్చి రాజకీయంగా లాభపడటానికి అలవాటు పడిన ఆ పార్టీ పుష్కర కాలం తర్వాత కూడా అదే పంథాను ఎంచుకుంది.

2018లో చంద్రబాబును బూచిగా చూపించి కేసీఆర్ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో ఆ పప్పులు ఉడకకపోగా తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు గంపగుత్తగా కాంగ్రెస్‌కు మళ్లింది. తెలంగాణ రాజకీయాల్లో నేరుగా కాలు పెట్టకూడదని చంద్రబాబు నిర్ణయించుకోవడంతో కేసీఆర్‌కు దెబ్బపడింది. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పాట అందుకున్నారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రానికి దిగువన, ఆంధ్రప్రదేశ్‌కు ఎగువన ఉంది. నీళ్ల విషయంలో అన్యాయం చేస్తే గీస్తే కర్ణాటక చేయగలుగుతుంది. ఆల్మట్టి ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోతే జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోతుంది. అంతే గానీ, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏమి నష్టం చేయగలుగుతుంది? ప్రభుత్వాలు కుమ్మక్కయినా తమను కాదని దిగువకు నీటిని తరలించడాన్ని రైతులు సహిస్తారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి. ఆయన తన సొంత జిల్లాకు ఎందుకు అన్యాయం చేసుకుంటారు? ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయరు కదా? చంద్రబాబుతో స్నేహం ఉండడం వల్ల తెలంగాణలో రేవంత్‌రెడ్డికి రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతోంది. తెలుగుదేశం పార్టీ ఓటర్లు, అభిమానులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తమ వాడుగా చూసుకుంటున్నారు. పార్టీలతో నిమిత్తం లేకుండా ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. చంద్రబాబుతో శత్రుత్వం పెట్టుకోవడం వల్ల తెలంగాణలో తనకు రాజకీయ లబ్ధి చేకూరుతుందని కేసీఆర్ తలపోస్తున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు%–%రేవంత్ కుమ్మక్కయి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని కేసీఆర్ కొత్త పల్లవి అందుకున్నారు. ఈ ఆరోపణల్లో హేతుబద్ధత లేకపోయినా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని కేసీఆర్ అండ్ కో భావిస్తూ ఉండవచ్చు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా ఉంది. రాజకీయంగా ఆయన ఎత్తుగడలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. అయితే సందర్భం ఉన్నా లేకపోయినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కేసీఆర్ అవమానించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనివల్ల ఆయనకు కలిగే రాజకీయ ప్రయోజనం ఏమిటో తెలియదు! తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేస్తూనే, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు కూడా ఇలాగే చేసి వంటవాళ్లతో ఒప్పందాలు చేసుకున్నారని అవమానకరంగా కేసీఆర్ మాట్లాడారు.

కేసీఆర్ తన గురించి తాను అధికంగా ఊహించుకుంటారు. ఆ క్రమంలోనే తెలంగాణలోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పాలనుకొని తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి గత ఎన్నికల్లో సొంత రాష్ట్రంలోనే బోల్తా పడ్డారు. ఊహించని పరాభవంతో కుంగిపోయిన కేసీఆర్, మరోవైపు తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఈ కారణంగానే తెలంగాణ రాజకీయాల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌లో వలె విద్వేష రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ద్వేషించడానికి కారణం ఉంది. అవినీతి కేసులలో తాను జైలు జీవితం గడపాల్సి రావడానికి చంద్రబాబు కారణమని జగన్‌రెడ్డి బలంగా నమ్ముతున్నారు. అందుకే ఆయనకు చంద్రబాబు పొడ గిట్టదు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలిపి తనను ఓడించడానికి ప్రయత్నించారన్న కోపం చంద్రబాబుపై కేసీఆర్‌కు ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1999 ఎన్నికల తర్వాత తనను మంత్రివర్గంలోకి తీసుకోనందుకు చంద్రబాబుపై కేసీఆర్‌కు కోపం ఉండేది. అప్పటి నుంచే వారిద్దరికీ చెడింది.

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని కోరుతూ రాయచోటిలో ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. పట్టణంలోని నేతాజీ కూడలిలో కర్నూలు –చిత్తూరు జాతీయ రహదారిపై బైఠాయించి రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి.. 'మదనపల్లె వద్దు%–%రాయచోటి ముద్దు' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార, విద్యాసంస్థల సంఘాలు, యువత పెద్ద ఎత్తున రహదారుల పైకి వచ్చి ఆందోళన కొనసాగించారు. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ పాటించారు. రాయచోటి అభివృద్ధి చెందుతున్న సమయంలో జిల్లా కేంద్రాన్ని తొలగించి మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

## జీహెచ్‌ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ పునర్విభజన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్లలోనూ మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. మూడు కమిషనరేట్లను 12 జోన్‌లుగా విభజించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో 6, సైబరాబాద్‌లో 3, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3 జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ కమిషనరేట్‌లో శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్‌లు కలిసే అవకాశముంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం దాని పరిధిలోకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఐ–బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రహ్లాద్ వెల్లేల పేరుతో రవి.. పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. అతను తన రూమ్‌మేట్ అని గతంలో పోలీసు విచారణ సందర్భంగా చెప్పాడు. దీంతో బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించిన పోలీసులు.. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే అతన్ని విచారించారు. "ఇమంది రవి ఎవరో నాకు తెలియదు. నా పేరుతో రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్టు తెలిసి షాక్ అయ్యా" అని ప్రహ్లాద్ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం అతను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లు ఇమంది రవి దొంగిలించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. రేపటితో ఇమంది రవి పోలీసు కస్టడీ ముగియనుంది.

## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఎక్కువ సీట్లు రాలేదని చెప్పారు. ఆ పార్టీ హయాంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సహకారంతోనే భాజపాకు 8 స్థానాలు వచ్చాయని చెప్పారు. ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. రాహుల్ ప్రధాని అవుతారన్నారు. రాహుల్ ప్రధాని కాగానే ఉపాధి హామీకి మళ్లీ గాంధీజీ పేరు పెడతామని చెప్పారు.

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

"సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. మేం ఇచ్చిన అజెండాను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. సభను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది. ఎన్ని రోజులైనా సభ నడుపుతామని.. చివరికి ఒక్క రోజుతో ముగిస్తారు. కనీసం 15రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారు. రెండేళ్లు దాటినా.. అసెంబ్లీలో ఒక్క హౌస్ కమిటీ వేయలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# 2025లో భారత్

## గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోదీ పేర్కొన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని.. మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుందన్నారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ప్రశంసించారు.

ఆరెస్సెస్‌కు దిగ్విజయ్ సింగ్ ప్రశంసలు

కోట్ల మంది పాల్గొన్న మహా కుంభమేళా ను భారత్ దిగ్విజయంగా నిర్వహించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచిందని మోదీ పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు, ఇతర విషయాలను గుర్తు చేసుకున్నారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో, సామరస్యంగా ఉన్నారో అదే విధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

మోదీ నోట నరసాపురం లేస్ క్రాఫ్ట్ మాట..

మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి ప్రస్తావించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం నాబార్డ్‌తో కలిసి లేస్ క్రాఫ్ట్ కళాకారులకు కొత్త డిజైన్లు, నైపుణ్యాలు నేర్పిస్తోందని.. ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వ మద్దతుతో నరసాపురం ప్రజలు ఈ కళకు కొత్త హంగులను చేర్చి ముందుకు తీసుకెళు న్నారని ప్రశంసించారు. లక్షలమంది మహిళలు ఉపాధి పొందుతున్న ఈ కళకు జీఐ గుర్తింపు కూడా ఉందన్నారు.

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్‌లో ఆమె బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్ జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము (%ణతీశీబజూఖుఎఱ వీబతీఎబ%) ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తిరుమల: అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులు వచ్చినపుడు ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

తితిదే, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని బీఆర్ నాయుడు తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక

మొదటి పేజీ తరువాయి

అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీటుగా బదులిచ్చారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. దీంతో.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

కల్హేర్: ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మాణిక్‌నాయక్ తండాలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం కడపల్ విఠల్‌నాయక్ తండాకు చెందిన వడితే కావేరి (23), నిజాంపేట్ మండలంలోని మాణిక్ నాయక్ తండాకు చెందిన సభావత్ శ్రీకాంత్ ప్రేమించుకున్నారు. ఈ విషయాన్ని ఇరువురూ తమ కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. తమకు వివాహం జరిపించాలని కోరారు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో సొంత గ్రామాలను వీడి హైదరాబాద్ వెళ్లి ఎల్బీనగర్‌లో సహజీవనం ప్రారంభించారు. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో వడితే కావేరి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

ప్రియుడే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శనివారం రాత్రి ఇంటికి తీసుకువెళ్లే క్రమంలో శ్రీకాంత్ ఇంటి ముందు ఉంచి యువతి బంధువులు ఆందోళన చేపట్టారు. యువతి, యువకుడి కుటుంబాల మధ్య రాజీ కుదిర్చేందుకు పెద్ద మనుషులు యత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో కల్హేర్ పోలీసులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోలీస్ నిబంధనలు మరింత కఠినతరం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనల అమలులో పోలీసులు నిబంధనలను మరింత కఠినతరం చేయడమైనది. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ మరియు లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడమైనది.



సోమవారం ఉదయం 10 గంటల నుండి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల వివరాలు ఇలా ఉన్నాయి: 1. ఇకపై మైనర్ డ్రైవింగ్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసుల్లో ద్వారా కేవలం టికెట్ మాత్రమే జారీ చేయబడుతుంది. అంటే, ఆన్‌లైన్‌లో జరిమానా కట్టే అవకాశం ఉండదు, ఈ- చలాన్‌ను నేరుగా కోర్టుకే పంపించడం జరుగుతుంది. 2. నిబంధనలు ఉల్లంఘించిన వెంటనే, సెంట్రల్ మోటార్ వెహికల్ యాక్ట్ ( 201) ప్రకారం సదరు వాహనాన్ని పోలీసులు తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంటారు. 3. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల తరహాలోనే, ఈ కేసుల్లో కూడా నిందితులపై పెట్టీ కేసు చార్జ్ షీట్ దాఖలు చేస్తారు. స్వాధీనం చేసుకున్న వాహనం మరియు ఈ-చలాన్ కాపీలతో సహా నిందితులను తప్పనిసరిగా కోర్టులో హాజరు పరచాల్సి ఉంటుంది. 4. మైనర్లకు వాహనం ఇచ్చే తల్లిదండ్రులు లేదా యజమానులపై పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నారు. మైనర్ డ్రైవింగ్ కేసుల్లో వాహన యజమాని నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే, వారిని కూడా రెండవ నిందితుడిగా చేర్చి కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలియజేదమైనది. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాపాయం నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది.

# శాసనసభ సమావేశాలు ప్రారంభం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



మూడవ శాసనసభ ఏడవ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల్లో శాసనసభ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మంత్రులు, విప్ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి, శాసనసభల కార్యదర్శులు స్వాగతం పలికారు. సభ ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడి స్థానం వద్దకెళ్లి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాద పూర్వకంగా పలకరించారు. శాసనసభ తొలిరోజు దివంగత సభ్యులు సూర్యాపేట మాజీ శాసనసభ్యుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి , చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు కొండా లక్ష్మారెడ్డికు శాసనసభ సంతాపం తెలియజేసింది. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జీరో అవర్‌ను చేపట్టారు. తరువాత సభను జనవరి 2 వ తేదీకి వాయిదా వేశారు.

# ఓల్డ్ ఏజ్, వికలాంగులైన పెన్షన్దారులకు ఇంటి వద్దనే పెన్షన్ డబ్బులు అందించేలా ఏర్పాట్లు చేయాలి

**- ముస్త్యాల సబ్ పోస్ట్ మాస్టర్ కి సిపిఎం గ్రామ శాఖ విజ్ఞప్తి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ముస్త్యాల గ్రామంలో 70,75 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులు, వికలాంగు లైన సాధారణ పెన్షన్దారులు బిపి, షుగర్ వ్యాధులతో, అంగవైకల్యాలతో వివిధ శాస్త్ర చికిత్సలు, ఆపరేషన్లు చేయించుకుని శరీరం సహకరించక అనారోగ్యంతో ఇంట్లో నే ఉంటున్న వారందరికీ పెన్షన్ డబ్బులు రాగానే ముందుగా వీరి ఇంటి వద్దకు వెళ్లి వారి పెన్షన్ డబ్బులు చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కొంగరి వెంకటమావో ముస్త్యాల పోస్ట్ మాస్టర్ ని కోరడం జరిగింది.

సోమవారం రోజున సిపిఎం పార్టీ ముస్త్యాల గ్రామ శాఖల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని, గ్రామంలో గుర్తించిన వృద్ధులు, వికలాంగులు 88 మంది పేర్ల లిస్టును పోస్ట్ మాస్టర్ వెలగల భాస్కర్ గారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ వృద్ధాప్యం పైబడి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పెన్షన్దారులకు వారి ఇంటి సమీపంలోకి వెళ్లి పెన్షన్ డబ్బులు అందించే ఏర్పాట్లు చేయాలని ఈ వృద్ధులు, వికలాంగుల వారి శరీరం సహకరించక పెన్షన్ తీసుకోవడంలో అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పెన్షన్ డబ్బులతో నెలసరి మందులు ఇతరత్రా అవసరాలకు ఉపయోగించుకునే వీరందరికీ నెలనెలా వారి ఇంటి సమీపంలోకి వచ్చి పెన్షన్ డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని దీని కోసం గ్రామస్తుల అందరీ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖ కార్యదర్శులు ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, పార్టీ సభ్యులు మైసంపల్లి రాహుల్, కర్రె సత్తయ్య, తరిగొప్పుల సహదేవులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేయాలని తీర్మానం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి,దూలిమిట్ట మండలాలను కలిపి చేర్యాల ను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని చేర్యాల మండల పరిధిలోని చుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం పాలక మండలి సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాలను ప్రభుత్వం వెంటనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సర్పంచ్ తెలిపారు. తీర్మానం చేసిన కాపీని చూపిస్తూ పంచాయతీ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, వార్డు సభ్యులు గుడ్ల సరిత, కర్రె కవిత, పొన్నమైన మమత,శ్రీపతి కమలేష్,పండుగ మల్లేశం, బింగి ఇందిర, వడ్ల కొండ వెంకటేశం,సీర్ల శ్రీకాంత్,కారోబార్ పంతం రాజు, పంచాయతీ కార్యదర్శి ఈ. రాజు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ "మహేష్ బి. గితే, ఐపీఎస్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ సూచించారు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని



సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు.

**పోలీసుల సూచనలు**

డిసెంబర్ 31న టపాసులు, మైకులు వినియోగించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డీజేలు పూర్తిగా నిషేధం. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, సైలెన్సర్ తొలగించి శబ్ద కాలుష్యం సృష్టించడం, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలకు పాల్పడితే కేసులతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, మహిళలను ఇబ్బంది పెట్టడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం. వారి వల్ల ప్రమాదం జరిగితే సంరక్షకులపై కూడా చర్యలు తీసుకుంటాం. నిబంధనల ఉల్లంఘనలను ప్రజలు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు, యువత నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా ఆనందోత్సా హాల మధ్య జరుపుకోవాలని సూచించారు. 2026 సంవత్సరం జిల్లా ప్రజలందరికీ శుభఫలితాలు అందించాలని కోరుకుంటూ, పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి గల్లీని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తాము

**- సర్పంచ్ అనుష స్వామి గౌడ్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న ఎండి జానీ మియా కొద్దిరోజుల క్రితం చనిపోవడంతో వారికి వస్తున్న పింఛన్ను వాళ్ళ భార్య అయిన గోరేబికి ఇవ్వాలని సెక్రెటరీ కి సర్పంచ్ చెప్పడం జరిగింది. సమస్యలపై ఇంటింటికి వెళ్లి ప్రతి గల్లీని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. గ్రామంలోని డ్రైనేజీ మాన్యువల్సు పగిలిపోయి ఉన్న వాటిని తీసివేసి కొత్త వాటిని పెట్టాలని చెప్పడం జరిగింది. వీధి దీపాలు చెక్ చేసి లేని దగ్గర వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. నర్సరీ క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తీసేయాలని నిర?యించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల లక్ష్మి మరియు గ్రామ ప్రజలు శ్రీనివాస్ మహిపాల్ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# శ్రీధర్ ప్లాజ నటరాజ్ రెసిడెన్సికి నూతన కార్యవర్గం ఎన్నిక.

**- అధ్యక్షులు ఎం, వి, ఎస్ అయ్యంగారు, కార్యదర్శి యన్ మురళీకృష?...**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29:**



నల్లకుంట లోని శ్రీధర్ ప్లాజా నటరాజ్ రెసిడెన్సీలో నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రస్తుత అధ్యక్షులు కార్యదర్శి కె.వి. తిరుమలరావు రామకృష? చంద్రమౌళి ఇద్దరు కలిసి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు అపార్ట్మెంట్ కు కొత్త అధ్యక్షులు ఎం.వి.ఎస్ అయ్యాంగార్, ఉపాధ్యక్షులు బి రాఘవన్, కార్యదర్శి యన్ మురళీకృష?,జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్,కోశాధికారి శోభారాణి,కార్యవర్గ సభ్యులు కోదండరామరావు,ఏ విమల,డి తాతారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గానికి ఉద్దేశించి కేవీ తిరుమలరావు రామకృష? చంద్రమౌళి మాట్లాడుతూ అపార్ట్మెంట్ అభివృద్ధికి సంక్షేమానికి నూతన పథకాలు రచించి అమలు చేయాలని సూచించారు అపార్ట్మెంట్కు కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వివరించారు. మనమందరం కలిసి మెలిసి పనిచేసుకుంటూ వెళ్దామని సూచించారు. నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు కలిసి పాత అధ్యక్ష కార్యదర్శులను అపార్ట్మెంట్కు ఎన్నో సేవలు చేసి అభివృద్ధి పథంలో నడిపించినందుకు కె.వి తిరుమలరావు,రామకృష చంద్రమౌళికి, రాధా, విజయ్ రామ్ కు ఘనంగా శాలువతో మెమొంటో,పూలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆశా వర్కర్లు ముందస్తు అరెస్ట్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 గంభీరావుపేట**

అరెస్టులతో సర్కారును నడపలేరని ఆశ వర్కర్లు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆశ వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సోమవారం రోజున ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి వెళ్లేందుకు యత్నిస్తున్న తమను పోలీసులతో అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ లు జంగిటీ జ్యోతి, జెల్లా రాణి, స్వరూప, సప్న తదితరులు పాల్గొన్నారు.



# మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో స్టడీ సర్కిల్ ఏర్పాటు

**- గ్రామ సర్పంచ్ శ్రీ సంగెం. అర్పిత వీరారెడ్డి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి గారు గ్రామంలో ప్రస్తుతం ఒకటి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను వారి నైపుణ్యాలను మెరుగుదల చేయడానికి గారు వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి గ్రామ పంచాయితీ ఆఫీస్ ని సాయంత్రం పూట స్టడీ సర్కిల్ గా మారుస్తున్నట్లు తెలిపారు సోమవారం రోజున గ్రామంలో ఉన్న యువకులతో సామాజిక సంఘాలతో మరియు గ్రామానికి చెందిన ఉద్యోగులు మరియు ఉన్నత విద్యావంతులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఈ సమావేశంలో సమావేశానికి హాజరైన అందరి సభ్యుల ఆలోచనలు విన్న తర్వాత గ్రామంలో విద్యను అత్యున్నతమైన స్థాయిలో తీర్చిదిద్దడానికి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు ప్రజలు అందరూ చేయూత అందించాలని కోరారు గ్రామంలో ఉన్న విద్యార్థులు అందరినీ సాయంత్రం పూట ఐదు నుంచి ఆరు గంటల వరకు ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు వారు పాఠశాలలో పాఠ్యాంశాలలో వచ్చే సందేహాలను నిరువృత్తి చేయడానికి ఈ స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు

# గ్రామాభివృద్ధి కి కృషి చేయండి

**– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందరరేగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..గ్రామాభివ ృద్ధి కి క ృషి చేయాలి అని, సమస్యల పరీక్షరాన్ని వేగవంతం చేయాలి పల్లా దిశానిర్దేశం చేశారు..సన్మానించిన వారిలో సర్పంచ్ ఎలికట్టే శైలజ శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ బంగారిగల్ల కిరణ్, వార్డు సభ్యులు బొందుగుల రాజ్ కుమార్ ఎలుసాని యాదగిరి పొన్నబోయినీనా అనూష ఉత్కం పద్మా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అండర్14 ఖో ఖో క్రీడలో పెద్దలింగాపూర్ క్రీడాకారిణి కొమ్ముల గౌతమి ఎంపిక





నవంబర్ 11వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల కథలాపూర్ లో ఖో ఖో పోటీలు నిర్వహించారు. దీనిలో రాజన్న సిరిసిల్ల ఖో ఖో టీం (అండర్ 14) ప్రాతినిధ్యం వహించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల అండర్ 14 బాలికల ఖో ఖో టీం లో పెద్ద లింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడాకారిణి కొమ్ముల గౌతమి7వ తరగతి ఖో ఖో క్రీడలో అదుతేమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారు. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు ఈనెల 29వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ లో జరగనున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైన గౌతమి ని మరియు ఈ విద్యార్థికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో రాణించేలా క ృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంద్రకారి రాజు గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన తిరుపతి గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పెద్ద లింగాపూర్ పాఠశాలను రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రాజు సార్ గారిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గ్రీన్ ఇండియా చాలెంజ్.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



తెలుగు యూనివర్సిటీ నాంపల్లి లో మిమిక్రి ఆర్టిస్ట్ వెలేరే అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మిమిక్రి కంపిటేషన్ కి వచ్చిన గురుకుల విద్యార్థులకు అసోసియాషన్ చైర్మన్ రాజు , రమేష్, రాకింగ్ రాకేష్ మరియు శివారెడ్డి ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ జూట్ బ్యాగ్స్ అందచేసి అనంతరం నటుడురాకింగ్ రాకేష్ ఆధ్వర్యంలో మిమిక్రీ కంపిటేషన్ లో పాల్గొన్న పిల్లలతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.రాకింగ్ రాకేష్ ఏ కార్యక్రమం చేపట్టిన అందులో ఒక మంచి మెస్సేజ్ ఉండాలని అందులో భాగంగా పిల్లతో మొక్కలు నాటించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. పిల్లలు మిమిక్రీ పై చూపే ఆసక్తి మొక్కలు నాటడం, వాటిని రక్షించడం లో కూడా శ్రద్ద వహించాలి అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మిమిక్రీ ఆర్టిస్టులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు..

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29 మండల రిపోర్టర్**





పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచుల ఆందోళన కొనసాగుతుంది. సోమవారం నుంచి జరుగుతున్న శాసనసభ సమావేశంలో తమ సమస్యల పరిష్కరించాలని మాజీ సర్పంచ్ ల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ వెళుతున్న మాజీ సర్పంచులను రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాలు అభివ ృద్ధి చెందాలనే లక్ష్యంతో సొంత డబ్బులతో అభివ ృద్ధి పనులు చేశామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బిల్లులు, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన సర్పంచులు, కేశవరావు కోళ్లమద్ది, రాజు నర్మల, ఎల్లం నాగంపేట.

# ఆడవాళ్లు కూడా తక్కువ కాదు.. మగవారితో సమానం అని నిరూపించింది

**– ఇప్పటికి ఎనిమిది మందిని మాత్రమే పెళ్లి చేసుకుంది**
**– శ్రీకాకుళం జిల్లా : ఇచ్చాపురం :**
**– ఇచ్చాపురంలో వెలిసిన నిత్య పెళ్లికూతురు**
**– 19 ఏళ్లకే – 8 పెళ్లిళ్లు..!!**
**– పెళ్లికాని ప్రసాదులను – ముంచేస్తున్న ముత్తిరెడ్డి**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

ఈ లేడీ మాముల్ది కాదు బాబోయ్ పెళ్లంటే నూరేళ్ల పంట అంటారు పెద్దలు. కానీ ఆమెకు మాత్రం పెళ్లి అంటే ఓ మూడు రోజుల ముచ్చట. అందుకే ఒకరు కాదు ఇద్దరు కాదు ఇప్పటి వరకు ఏకంగా ఎనిమిది మంది భర్తలను మార్చింది శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఓ మహిళ. చివరకు బాధితులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించటంతో ఆ నిత్య పెళ్లి కూతురు వ్యవహారం బయట పడింది.ఇచ్చాపురం పట్టణంలోని కర్జీ వీధికి చెందిన ముత్తిరెడ్డి వాణి(19) వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. నిత్య పెళ్లి కూతురుగా ఇపుడు ఆమె వార్తల్లోకి ఎక్కింది. తన మేనత్త యంపాడ సంధ్యతో కలిసి పెళ్లి పేరిట మగవారిని నమ్మించి మోసగించడం ప్రవ ృత్తిగా పెట్టుకుంది వాణి. పెళ్లి కానీ ప్రసాదులను ఎంచుకొని వారి నుంచి ఎదురు కట్నం తీసుకొని పెళ్లికి సిద్ధం అవుతుంది. తీరా పెళ్లయ్యాక వారం రోజుల్లోనే చెప్పుచెయ్యకుండా పరారవుతుంది. ఇటీవల శ్రీకాకుళం జిల్లా సోంపేటలోని దుర్గాదేవి ఆలయంలో కరా?టకకు చెందిన వ్యక్తినీ పెళ్లి చేసుకుని అతనికి హ్యాండ్ ఇచ్చింది వివాహం అనంతరం వరుడు సొంత ఊరు కరాటక వెళుతున్న క్రమంలో శ్రీకాకుళం జిల్లా పలాసలో వరుడుతో కలిసి ట్రైన్ ఎక్కిన ఆమె విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద బాత్ రూమ్ కి వెళ్లొస్తానని చెప్పి వెళ్ళి ట్రైన్ దిగి ఎస్కేప్ అయింది. తర్వాత ఆమె ఏమైందా అని ఆందోళనకు గురైన వరుడు ,అతని కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతకగా ఇచ్చాపురం లోని మేనత్త ఇంటికి చేరుకున్నట్లు తెలిసింది. అయితే అప్పటికే వాణికి వరుడు తురుపు వారు లక్ష రూపాయలు ఎదురు కట్నంతో పాటు బట్టలు, ఇతర ఖర్చుల నిమిత్తం డబ్బులు వాణికి ఇచ్చారు. ఇంకేముంది వీటిన్నింటి పట్టుకొని పరారైంది వాణి.. ఇక వాడి జాడకోసం వెతుకుతున్న వరుడి కుటుంబ సభ్యులు ఆమె మేనత్తను సంప్రదించగా వాణి అసలు వ్యవహారం అంతా బయట పడింది.విషయం తెలిసి కంగుతిన్న వరుడి కుటుంబ సభ్యులు.. వాణి మేనత్త సంధ్యను నిలదీయగా వారి డబ్బులు వారికి ఇచ్చేస్తామని చేప్పార్. కటచేస్తే చెప్పాపెట్టకుండా అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యారు. దీంతో గురువారం వాణి వల్ల మోసపోయిన బాధితులు నాగి రెడ్డి, కేశవ రెడ్డి ఇచ్చాపురం పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఇప్పటి వరకు 8 మందిని పెళ్లిళ్ల చేసుకున్నట్లు ఫోటోలను ,వీడియోలను సంపాదించి ఆధారాలుగా పోలీసులకు వాటిని అందజేశారు.అయితే బాధితుల ఫిర్యాదుపై ఇచ్చాపురం పోలీసులు విచారణ జరుపుతున్నారు. వాణి తల్లి చిన్నప్పుడే మ ృతి చెందటం తండ్రి పెద్దగా ఆమెను పట్టించుకోకపోవడంతో మేనత్త సంధ్య ఆమెను చేరదీసింది. సంధ్య గతంలో మైనర్ కావడంతో పెళ్లి పేరిట ఆమె ఇంతమందిని మోసగించిన వారెవరు గతంలో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కలేదు. అయితే ఇప్పుడు ఆమె వయసు 19 ఏళ్ళు కావడంతో ఆమె పెళ్ళిళ్ళ వ్యవహారాలన్నీ బయటకు వస్తున్నాయి.

# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

**– జిల్లాలో ఎరువుల కొరత లేదు**
**– రైతులు ఆందోళన చెందవద్దు**
**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29
సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీరా?నికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు. కనీస సదుపాయాలు కల్పించాలని తెలిపారు.జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 991 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగతా కావాల్సిన ఎరువులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ డీలర్లు 223, పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని వెల్లడించారు. అన్ని షాప్ లలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.



# చేర్యాల ప్రజల ఆకాంక్షను గుర్తించిన జనగామ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల ప్రజల ఆకాంక్షను గుర్తించిన జనగామ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి దాదాపు ఇప్పటికీ చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మూడు నాలుగు పర్యాయాలు అసెంబ్లీ సాక్షిగా వినిపించిన కనీసం ఈ అంశం మీద ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేకపోవడం చేర్యాల ప్రజలు చేసుకున్న దౌరాగ్యం నిజంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కావాలని ఒక ఎనిమిది సంవత్సరాల కాలంలో అనేక ఉద్యమాలు చేసి గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఉన్న మంత్రి హరీష్ రావు ని అడ్డుకున్న చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయమని చెప్పాము. కానీ అప్పుడున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలే కానీ ఇప్పుడున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడం సంతోషకరమైన విషయం వెంటనే ఎలక్షన్ల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ పర్యటనలో రెవెన్యూ డివిజన్ చేర్యాలను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మరిచారు. నియోజకవర్గ ఇన్చార్జి అయిన కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ విషయంలో రెవెన్యూ మినిస్టర్ అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరికి జేఏసీగా తీసుకెళ్లడం జరిగింది .కానీ మంత్రి ఇచ్చిన హామీ విషయంలో ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. కాంగ్రెస్ పెద్దలారా ప్రతిపక్ష పార్టీలో ఉన్న ఎమ్మెల్యే మాట్లాడుతున్నప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఒప్పించి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసే విధంగా క ృషి చేయాలి మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్పష్టంగా అర్థమైంది ఎందుకంటే హామీ ఇచ్చి నెరవేర్చకపోతే ప్రజలు మనకు ఓటు ద్వారా ఆ నిరసనలు తెలియజేస్తారని ఇక్కడ టిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడంలోనే అర్థమవుతుంది ఇప్పటికైనా రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలోపు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలోపు చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల శాఖ కోరుతున్నది.

ఇట్లు రామగల్ల నరేష్ సిపిఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి. 9573183088.

# నరేందర్ అకాలమరణం బహుజన వాదులకు తీరనిలోటు.!

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

చేర్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ సిద్దిపేట నుండి చేర్యాలకు డ్యూటీ చేయడానికి టూ వీలర్ పై వస్తున్న క్రమంలో.. గుర్జకుంట బ్రిడ్జి వద్ద సడెన్ గా బైక్ కు ఎదురుగా కుక్క అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలైన నరేందర్ ని మెరుగైన చికిత్స గురించి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కు తరలించడం జరిగింది. రెండు రోజులు మ ృత్యువుతో పోరాడి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.నిజంగా నరేందర్ పోలీస్ అయినప్పటికీ..అటు లిబహుజన వాదాన్ని– ఇటు అంబేద్కరిజాన్ని రెండు భుజాలపై ఎత్తుకొని రాజ్యాంగబద్ధంగా పనిచేసే గొప్ప మనస్తత్వం ఉన్న మానవతావాది. నిజంగా వారి మరణం బహుజన వాదులకే కాకుండా అణగారిన వర్గాలకు, మేధావులకు, సమాజానికి ఏదో చేయాలని తపన ఉన్న వారందరికీ తీరని లోటు.తన గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. ఇంత తొందరగా మనందరికీ దూరమవుతాడని ఏనాడు అనుకోలేదు.. మీతో ఎప్పుడు కలిసినా మీరు చెప్పేది ఒక్కటే.. చదువుకున్న వాళ్ళం మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలి. నలుగురు గర్వపడేలా జీవించాలి. ముఖ్యంగా నేడు సమాజంలో చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువకులను చైతన్యపరిచి వారిని మంచి మార్గంలో నడిపించేందుకు దారి చూపెట్టాలి. అనే మాటలు ఇప్పటికీ మాకు వినిపిస్తూనే ఉన్నాయి. మీ జీవనశైలి, మీ నిరాడంబరత, ఈ కల్మషం లేని హ ృదయం.. నమస్తే సార్ అంటే.. జై భీమ్ సోదరా.. అంటూ చిరునవ్వుతో పలకరించే మీ విలువైన వ్యక్తిత్వం..ఏమని చెప్పను.! ఎంతని వివరించను.! కన్నీళ్ళతో మీకు అశ్రునివాళి అర్పించడం తప్ప.



# ఎదిగిన కొద్ది తగ్గి సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పదములలో తీసుకువెళ్దాం

# :సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**– జిల్లా అభివృద్ధిలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాత్ర చాలా అభినందనీయం : కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి. నర్సింగరావు**

**– సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసి మంచి పేరు సంపాదించుకోవాలి : డిసిసి అధ్యక్షుడు నందయ్య**





**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

పదవులతో ఎదిగిన గాని ఒదిగి ఉంటూ ప్రజాసేవ చేస్తూ ప్రజల దీవెనలు పొంది అందరి సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా గెలిచిన 108 మంది సర్పంచ్ లకు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య లు హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి . లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదవులతో ఎదిగినప్పటికీ ఒదిగి ఉంటూ అందరి సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లి ప్రజాసేవలో తరించాలని అదేవిధంగా మంచితనంతో మంచి పేరు సంపాదించుకుంటే రాబోవు ఎన్నికలలో గ్రామాలలో సర్పంచ్ ల పాత్ర కీలకమని అందుకే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో తరించాలని అన్నారు గ్రామాల అభివృద్ధి కొరకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో గ్రామాలను అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్దామని అన్నారు అనంతరం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అభివృద్ధిలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాత్ర చాలా ఉన్నదని అందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు అని ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా 108 గ్రామాలలో సర్పంచులు గెలవడం చాలా శుభసూచకం అని 108 అంటేనే ఎప్పుడు అందుబాటులో ఉంటామని అది గుర్తుంచుకొని ప్రజలకు 108ల సేవలందించాలని కోరుకుంటున్నానని నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామాలలో మంచి సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ సర్పంచులుగా గ్రామాలలో సేవలందించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు అనంతరం ధర్మపురి నియోజకవర్గంలో 108 మంది సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు డిసిసి అధ్యక్షులు నందయ్య శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు అంతకు ముందు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గజమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్ శర్మ వెలగటూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ధర్మపురి మండల ఏఎంసీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ వెలగటూర్ ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగాల శ్రీనివాస్ గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి ధర్మపురి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ ధర్మారం మండల ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్ వెలుగటూరు మండల ఏఎంసి వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి ధర్మపురి మండలం ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి శ్రీనివాస్ సౌవుల్ల. భీమన్న చిట్నేజ్ గంగాధర్ ధర్మపురి నియోజక వర్గ 108 మంది సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**– నారవారిగూడెం కాలనీ ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన నారవారిగూడెం కాలనీ గ్రామస్థులు**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని నారవారిగూడెం కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార వారిగూడెం కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నరదల మహాలక్ష్మిడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారం కృష్ణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ నార వారిగూడెం కాలనీ లో ఎన్నడూ లేని విధంగా రెండు సంవత్సరాల్లో 23 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని మరియు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని,ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పని చేస్తోందని రైతులు కూలీలు మహిళలు యువతకు మేలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలు చేస్తోందన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఉండాలంటే ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ చేసిన మంచి పనులు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల కాంగ్రెస్ సీనియర్ పిచ్చుకుల నరేష్ , అశ్వరావుపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ గోవింద్ , గ్రామ నాయకులు రాంపండు , కాంగ్రెస్ పార్టీ 8 వార్డు శ్రీను , సరిహద్దుల నాగరాజు,పిచ్చుకుల ప్రవీణ్, మన్నే అనిల్ కుమార్,మనుగొండ రాంబాబు, పొన్నంనేని రమణ,కళావతి, చిక్కల వెంకటేష్, బిక్షమయ్య,బంటు శ్రీను, నల్లగొండ్ల నాగరాజు, కుసిని నారాయణ, నాని, రవీంద్ర, ఉదయ్, మొదలైన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసీ కొండరెడ్ల జీవన ప్రమాణాలు మెరుగుపరచటమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం – ఎమ్మెల్యే జారె

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**





ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నిరంతరం కృషి చేస్తున్నారు ఈ క్రమంలోనే ఐటీడీఏ ద్వారా ప్రత్యేక చొరవ తీసుకుని కొండరెడ్లకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారు అశ్వారావుపేట మండల పరిధిలోని రెడ్డిగూడెం తిరుమలకుంట గాండ్లగూడెం కావడిగుండ్ల గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న కొండరెడ్ల ఆదివాసీలకు ఈ హక్కు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి కష్టాలు పడుతూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న కొండరెడ్లకు సొంత ఇల్లు ఉండాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదివాసీలకు భద్రతతో పాటు సౌకర్యాలతో కూడిన జీవితం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు ఆదివాసీలను అన్ని రంగాలలో ముందుంచేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు పేర్కొన్నారు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులతో మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ మహోన్నతంగా ప్రారంభించి ఏడాదికి ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించి కష్టకాలంలో పేద కుటుంబాలను ఆదుకున్న తరుణంలో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇంత గొప్ప పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించటానికి ప్రధాన కారకులైన మహాత్మా గాంధీ ని అవమానపరిచే విధంగా చేపట్టిన చర్యలపై నిరసన కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు గారు ఆత్మకమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, ఎంపీడీవో అప్పారావు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విలేజ్ లెవెల్ క్రికెట్ ప్రారంభోత్సవం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



ఆటలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి. శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, సామాజిక నైపుణ్యాలను పెంచుతుంది. ఝరాసంగం మండలం లో విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువ నాయకుడు ఉదయ్ శంకర్ పాటిల్, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ మృతికి సంతాపం తెలిపిన సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



ఇటీవల అయినాపూర్ గ్రామంలో మృతి చెందిన ఐనాపూర్ 11వ వార్డ్ మెంబర్ దండు భానుచందర్ కు నివాళులు అర్పించి మౌనం పాటించి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ నేటి యువత మద్యానికి మత్తుకు దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిస కావద్దని ఒక ఉన్నతమైన ఆశయం కోసం పనిచేయాలని అప్పుడే గ్రామం ఆదర్శంగా ఉంటుందని చెప్పారు,చిన్న వయసులో భానుచందర్ అనాలోచిత నిర?యం వల్ల చనిపోవడం చాలా బాధాకరమని ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు క్షణికావేశం నిరయం వలన దూరం అవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య మరియు పాలకమండలి సభ్యులు వేముల అంజయ్య, గనబోయిన మౌనిక, మల్లం మానస, పిన్నింటి రేఖ, దొమ్మాట అజిత్ రెడ్డి, మొగుళ్ళ ప్రశాంత్, లంబ సంధ్య రాణి, దండు రవీందర్, కొమ్ము కవిత మరియు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు నాగేష్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మన బీసీ ముద్దుబిడ్డ కరం నాగేష్ ముదిరాజ్ గారికి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు సాధించాలని అందరికీ ఆదర్శప్రాయంగా నిలబడాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఇట్లు పంజా బాల్ రాజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్

# ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన 49 వ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వివిధ జిల్లాల నుండి ఎస్ఏటీజీ రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ నుంచి ఐదుగురు పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసినందుకు విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. కోచ్ సంపత్ గౌడ్, అసిస్టెంట్ కోచ్ జగన్ మోహన్ జిల్లా యువజన అధికారి రాందాస్ ఉన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– 146 దరఖాస్తుల రాక**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీక ృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గ ృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగింపుపై సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు కాంగ్రెస్ నిరసన

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

తెల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ తెల్లా పూర్ జి హే చ్ ఎం సి డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు గారు మరియు నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి, అహింస మార్గంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి



తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. పేదల జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు అజేయమైన గుర్తుగా ఉందని, అలాంటి పథకం నుంచి ఆయన పేరును తొలగించడం గాంధీజీ ఆశయాల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీజీ సిద్ధాంతాలు, విలువలను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు గారు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ గారు, మాజీ కౌన్సిలర్ భరత్ గారు, మాజీ సర్పంచ్ గాండ్లా శ్రీనివాస్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి గారు, జిల్లా మైనార్టీ కన్వీనర్ వాజీద్ గారు, నావారి శ్రీనివాస్ రెడ్డి గారు, కుమ్మరి నర్సిహ్మ గారు తూర్పు శ్రీనివాస్ గారు, కావాలి రాములు ,గారు గండ్లా పర్స రాములు గారు, వినోద్ కుమార్ గారు, సంగెం పెంటయ్య గారు ,నరేందర్ రెడ్డి గారు ,అరుణ్ రెడ్డి గారు ,నర్సింగ్ రావు గారు, గుళ్ళి రవి గారు ,కొల్లూరి శ్రీను ,కమలాకర్ ,మంగలి మహేష్ ,మంగలి ప్రశాంత్ ,బొర్రా సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# నందిగామలో వంగవీటి మోహనరంగా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### క్రీడల ద్వారా సోదర భావం క్రీడాస్ఫూర్తి పెంపొందాలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



నందిగామ పట్టణం పరిధిలోని నందిగామ అనాసాగరం బైపాస్ రోడ్డులో నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాల స్థాయిలో వంగవీటి మోహనరంగా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను టోర్నమెంట్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై కూటమి నేతలతో కలిసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు గెలుపు ఓటములు క్రీడల్లో సహజమని ఆటగాళ్లు ఫలితాలకంటే క్రీడాస్ఫూర్తిని ముఖ్యంగా తీసుకోవాలని సూచించారు సోదర భావంత ఆహ్లాదకర వాతావరణంలో ఈ టోర్నమెంట్ కొనసాగాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ప్రోత్సాహంగా నిలుస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడాకారులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులు: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



సమాజాన్ని సరికొత్త దిశలో నడిపించే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని లోహిత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నూకల అంజివర్ధన్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడిగా, పీఆర్‌టీయూ సంఘ నాయకుడిగా అంజివర్ధన్ రెడ్డి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుడు పీఆర్‌టీయూ సంఘంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అదనపు గదుల నిర్మాణానికి తన ఎమ్మెల్సీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు వే. యాకుబ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి, భూపాలపల్లి ఏఎంఓ విజయపాల్ రెడ్డి, పత్రిక సంపాదక సభ్యులు ఎడ్ల ఉపేందర్ రెడ్డి, గాఫర్, సంగెం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



కేంద్రంలో సంత రోడ్డు లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సమావేశమై మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహన్నికి పూలమాలలు, పుష్పాలతో పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా దమ్మపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి సుబ్బారావు, అత్తులూరి వెంకటేశ్వరరావు, రామబ్రహ్మం, చవ్వా పోలయ్య, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహన్నికి పూలమాలలు వేశారు. సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, అయ్యప్ప, ఉలవల రాంబాబు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, రాహుల్ గాంధీ నాయకత్వం, రేవంత్ రెడ్డి నాయకత్వం, జారే ఆదినారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు పగడాల రాంబాబు స్వీట్లు పంచి పెట్టించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు నాయకులు వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, గట్ల నాగరాజు, పగడాల కృష్ణ, బోయిన రామకృష్ణ, పసుమర్తి చిన్నబాబు, తాళ్ళ శంకర్, శ్రీరామమూర్తి, దాసరోజు రామారావు, పానుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పట్టణం లో నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో చిన్నారుల కు ఉత్సాహంగా పద్యాలు కథల పోటీలు ఫన్ విత్ - మాథ్స్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతుపేట లో గల నారాయణ ఈ - టెక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో చిన్నారుల కు ఫన్ - విత్ మాథ్స్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది పద్యాలు కథల పోటీల లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన చిన్నారుల లో సృజనాత్మకత పెంపొందుతుందని అన్నారు చిన్నారి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు ఈ కార్యక్రమం లో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు క్లస్టర్ ప్రిన్సిపల్ శివ రామకృష్ణ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఈ - కిడ్స్ కో - ఆర్డినేటర్ హెప్సీబా ఈ - కిడ్స్ వైస్ - ప్రిన్సిపల్ హారిక ఏ.ఓ. మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### - బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



వరంగల్ ప్రజల మూడు దశాబ్దాల కల త్వరలో సాకారం కాబోతోందని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ తెలిపారు. జనవరి నెలలో వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ భూమి పూజ చేసి అధికారికంగా ప్రారంభించనున్నారని వెల్లడించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభంతో వరంగల్‌కు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల్లో విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రాంత ఆర్థిక పురోగతికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. వరంగల్ అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న బీజేపీకి రాబోయే వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని, బీజేపీకి పటం కట్టాలని కోరారు.

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి..

### - కామారెడ్డి జిల్లా జనసేన నాయకులు జీవన్ నాయక్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ దేవి విహార్ లో జనసేన పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా నాయకులు జీవన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విశిష్ట అతిథిగా బాన్సువాడ నియోజకవర్గ పీవోసీ రవీందర్ చౌహన్ పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జరగబోయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను కామారెడ్డి జిల్లా నుంచి భారీ స్థాయిలో జరిపించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి కృష్ణ ఎన్నారై, కృష్ణ స్వామి, సుకదేవ్ మరియు పలు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాటి సబిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు డిమాండ్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు దేవిక సహస్ర వీరికి ఎలాంటి ఆస్తులు లేవు కడు నీరుపేదరికానికి చెందిన కుటుంబాన్ని ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేసిన ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మండల అధ్యక్షులు మంద నరేష్ ఉపాధ్యక్షురాలు అలవాల కళ్యాణి ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ చిరంజీవి లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,పల్లాటి రమేష్,పల్లాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రు వారి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న : బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

### - సోయం వీరభద్రం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



కొండ్రు వారి పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గోని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామం లో కొండ్రు ప్రసాదరావు , మనవ రాలు తేజేస్వి పుష్పాలంకరణ వేడుక లో పాల్గోని చిరంజీవిని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పొట్టా రాముడు,రెడ్డిమల్ల నాగయ్య, బండారు. సూర్యనారాయణ, తోలెం. సురేష్, సోయం. ఎర్రయ్య, తధితరులు పాల్గొన్నారు

# మహిళ అదృశ్యం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



ఝరాసంగం మండలం జోనగమ్మ గ్రామానికి చెందిన కుమారి రేణుక తండ్రి లేట్ నరసింహులు వయసు 19 సంవత్సరాలు ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది ఈ విషయం పైన అనగా మహిళా అదృశ్యంపై రేణుక తల్లి అయిన గొల్ల నాగమణి భర్త లేట్ నర్సింలు వయసు 45 సంవత్సరాలు గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. ఒకవేళ పై ఫోటోలో కనిపిస్తున్న అమ్మాయి మీకు కనపడిన ఎడల ఝరాసంఘం పోలీసు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై క్రాంతి పటేల్ తెలిపారు.

# గడల ప్రసాద్ జాగరియల్ నూతన సర్పంచ్ సన్మానించిన స్నేహితులు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



జగిర్యాల్ సర్పంచ్ ప్రసాద్ ను చిన్ననాటి స్నేహితులు... హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో అందరు కలిసి చదువుకొని ఒకే చోట కలిసి ఉన్నటువంటి చిన్ననాటి స్నేహితులు ఎన్నికల్లో ప్రచారం చేసి మద్దతు ఇచ్చి ఆర్థికంగా సహాయం చేసి స్నేహం యొక్క విలువను కాపాడిన మిత్రులందరికీ ధన్యవాదములు నన్ను అభినందించడం మర్చిపోలేని జ్ఞాపకం అన్ని బంధాల కెల్లా స్నేహబంధమే గొప్పదని నిరూపించిన జాగిర్యాల నా చిన్ననాటి అంబర్ పేట్ అడ్డా మిత్రులకు నా యొక్క ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ గడల ప్రసాద్ ఈ కార్యక్రమంలో స్నేహమే గొప్ప అని నిరూపించిన సిఐ పదవిలో ఉన్న పరమేశ్వర్ కుటుంబం గడల ప్రసాద్ కి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు అందరు కలిసి హాజరయ్యారు

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జహీరాబాద్ మండలం హుగ్గేల్లీ గ్రామంలో నిరసన

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కు నీరుగారిచ్చే విధంగా పథకం పేరు మార్చి గాంధీ పేరు తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జహీరాబాద్ మండలం హుగ్గేల్లీ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.బిజెపి చేస్తున్న కుట్ర ఉపాధి హామీ వేతనాలను సగంకు పైగా రాష్ట్రాలపై మోపే కుట్ర జరుగుతున్నందున అదే విధంగా జాతీపిత మహాత్మా గాంధీ గారి పేరును తొలగించే విధంగా జి రాంజీ జాతీయ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చి కుట్రలు చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పట్లోళ్ళ.నర్సింహారెడ్డి,గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,వార్డు సభ్యులు బాల్ రాజ్, నరేష్,నిఖిల్,సీనియర్ నాయకులు నర్సింహులు,రాజశేఖర్,పాండురంగా రెడ్డి, అంజప్ప, మోహన్, సంజీవ్, సిద్దారెడ్డి, సతీష్, పప్పు సాగర్, అల్గి. రవి, కొనింటి రాములు,ఇంద్రారెడ్డి,వినోద్ మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి.అన్నవరం పీఏసీఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

### రైతులకు అండగా సహకార సంఘాలు నిలవాలి చైర్మన్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



వీరులపాడు మండలం వి.అన్నవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు ఈ సందర్భంగా వి.అన్నవరం పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గుడపాటి రాము డైరెక్టర్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు షేక్ కాశీం సాహెబ్‌లను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు చైర్మన్ రాము రైతులకు అండగా నిలవాలని రైతన్నలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘం ద్వారా అవసరమైన సహాయం అందించాలని ఆమె సూచించారు అనంతరం మాట్లాడిన తంగిరాల సౌమ్య గత పాలకుల దుర్మార్గపు పాలన కారణంగా రాష్ట్రం అట్టడుగుకు వెళ్లిందని రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు సంక్షేమం అభివృద్ధి రెండింటినీ రెండు కళ్లుగా భావించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని పేర్కొంటూ సూపర్ సిక్స్ పథకాలను క్లుప్తంగా వివరించారు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామం అంతటా సీసీ రోడ్లు వేసి అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు అయితే గత పాలకుల పాలనలో తట్టమట్టి కూడా అభివృద్ధి జరగలేదని ప్రజలకు గుర్తు చేశారు

చివరిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ గుడపాటి రాము డైరెక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు రైతులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కొండ్రు వారి పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామం లో కొండ్రు ప్రసాదరావు మనమరాలు తేజేస్వి పుష్పాలంకరణ వేడుక లో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పొట్టా రాముడు,రెడ్డిమల్ల నాగయ్య, బండారు. సూర్యనారాయణ, తోలెం. సురేష్, సోయం. ఎర్రయ్య,తధితరులు పాల్గొన్నారు

## ముగ్గురి ప్రాణం తీసిన గుంత ఇదే

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**



నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో కల్వర్టు గుంతలో పడి శనివారం రాత్రి ముగ్గురు మృతి చెందిన సంగతి తెలిసిందే. నర్సాపూర్ నుంచి నారాయణఖేడ్కు బైక్పై వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కల్వర్టు గుంతను గమనించలేదు. రాత్రి 10 గంటల సమయంలో వారు గోతిలో పడిపోయారు. నీరు ఉండడంతో తెల్లవారుజాము వరకు ఎవరూ చూడలేదు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతితో ఆ ఊరిలో విషాదం నెలకొంది.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

### – కేంద్ర ఖాది చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

దైవచింతనతోనే మనిషికి ముక్తి లభించి, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని కేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఆకేరు ఒడ్డున ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో, ఈగ మల్లేశం%-%సంగీత దంపతుల ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "స్వామియే శరణం అయ్యప్ప%ా% శరణం శరణం అయ్యప్ప" అనే నామస్మరణ, శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రఘునందన్ గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి వారి అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి ప్రతిమకు పంచామృతాలతో ప్రత్యేక



అభిషేకాలు నిర్వహించారు.అయ్యప్ప భజన కీర్తనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "అయ్యప్ప స్వామి జయ జయ" నాదాల నడుమ ఆలయ పరిసరాలు ఉత్సవ వాతావరణంతో కళకళలాడాయి. అనంతరం ఈగ మల్లేశం తనయుడు స్వాములతో కలిసి పేటతుల్లి ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా పడిపూజకు సహకరించిన స్వాములను ఈగ మల్లేశం శాలువాలతో సన్మానించారు.తదుపరి నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

### సరస్వతి శిశు మందిర్ వాణి సహకార జూనియర్ కళాశాల,గోదావరి వ్యాలీ వ్యవస్థాపకులు శ్రీ కాసుగంటి సుధాకర్ రావు కి సంతాపం తెలిపిన డాక్టర్.సంజయ్ కుమార్



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల జిల్లా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు ఆదివారం టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కూడా వారే కాబట్టి ముఖ్యమంత్రి వారి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగింది కాబట్టి ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు ఉపాధ్యాయుల సమస్యలు వారికి అవగాహన ఉందని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతోని టీచర్ ఎమ్మెల్సీ ల తోని మాట్లాడుతున్నారని అదేవిధంగా త్వరలోనే హెల్త్ కార్డులు ఉద్యోగ ఉపాధ్యాయులకు మంజూరు కాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉపాధ్యాయ సంఘాల్లో పెద్ద సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందని అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో సంప్రదిస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని వారన్నారు అదేవిధంగా టెట్ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని సరస్వతి శిశు మందిర్ వాణి సహకార జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు శ్రీ కాసుగంటి సుధాకర్ రావు జగిత్యాల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గోదావరి వాల్యూ స్థాపించి రైతులకు వ్యవసాయ పనిముట్లు తయారుచేసివి రైతులకు అందజేసి వ్యవసాయ అభివృద్ధికి ఎంతో తోడుపడ్డారని వారి తాతగారు జగిత్యాల్ ఎస్ కె న్ ఆర్ డిగ్రీ కళాశాలకు భూమి ప్రధానం చేసి ఎంతోమంది జగిత్యాల ప్రాంత ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని ఎమ్మెల్యే తెలియజేశారు వారి తాతగారు జగిత్యాల్ నుండి శాసనసభకు రెండు సార్లు ఎన్నికయ్యారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం పైలెట్ గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ2020 ప్రవేశపెట్టబోతుందని అన్నారు ప్రతి విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ బదిలీలు పదోన్నతులు జరిపించాలని వాటి వలన జీరో స్కూల్స్ బెడద తప్పుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా కాలం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి డిఏ పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారి కోరారు అనంతరం 2026 టేబుల్ మరియు వాల్ కేలండర్లను శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు ఈ మాసంలో పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు కాసుగంటి సుధాకర్ రావు మృతికి సంతాపంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మాసపత్రిక సభ్యులు అబ్దుల్ జమీల్ ఏ వి ఎన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున 300 మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి సిఐటియు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో భూములు కోల్పోయిన అయోధ్యపురం గ్రామ రైతులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు కారు ఉపేందర్ మాట్లాడుతూ, కోచ్ ఫ్యాక్టరీ కోసం భూసేకరణ సమయంలో భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయోధ్యపురం గ్రామానికి చెందిన 114 మంది భూ నిర్వాసితుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సిఫారసు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఉద్యోగాలపై స్పష్టమైన ప్రకటన లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తారన్న నమ్మకంతో రైతులు తమ జీవనాధారమైన భూములను త్యాగం చేశారని, ఇప్పుడు హామీలు అమలు చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ నిర్వాసితులకు ఉద్యోగాలు దక్కేలా కేంద్ర




ప్రభుత్వంపై గట్టి ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కోచ్ ఫ్యాక్టరీలో ఇతర రాష్ట్రాల నుంచి నియామకాలు చేయకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్థానిక నిరుద్యోగ యువతకే ఉద్యోగాలు ఇవ్వాలని, రైల్వే అప్రెంటిస్ పూర్తి చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలపై స్పష్టమైన జీవో జారీ చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో దశలవారీగా రాజీలేని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంపాల రమేష్, రామంచ సారంగపాణి, తిరుపతి వీరయ్య, సారయ్య, మంద శంకర్, రమేష్ బాబు, రెడపాక సంపత్, కోలుకుంట్ల కృష్ణ, షేక్ సయ్యద్ జీ, రమేష్ కుమార్, ఆర్. శ్రీనివాస్, పి. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సహకార సంఘంలో 31 లక్షల 69 వేల నిధుల దుర్వినియోగం చేసిన బాధ్యులపై చర్యలు చేపట్టి వాటిని వెంటనే రికవరీ చేయాలి.

### – లేదంటే రైతులందరిచే ప్రజా ఉద్యమాలు తప్పవు. సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి.

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.లి యందు జరుగుతున్న అవినీతి పై సమాచారం కోరగా నిధుల దుర్వినియోగం 30 లక్షల 69 వేల 280 రూపాయల నిధులు దుర్వినియోగం జరిగినట్లు అధికారులు సమాచారం ఇచ్చారు. ఆ దుర్వినియోగం చేసిన డబ్బులను వెంటనే రికవరీ చేయాలని సహకార సంఘం ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వరంగల్ జిల్లా సహకార సంఘం అధికారులకు తెలపడం జరిగింది. అయినా గత మూడు నెలల నుండి అదిగో ఇదిగో అంటూ దాటవేస్తున్నారు తప్ప దుర్వినియోగ మైన నిధులను రికవరీ చేసి చట్టపరంగా దోషులను శిక్షించాలి లేదంటే రైతులచే ప్రజా ఉద్యమాలు చేపడతామని చెన్నారావుపేట మండల సిపిఐ కార్యదర్శి పత్తి అనంతరెడ్డి డిమాండ్ చేశారు.ప్రజలకు తెలియడం కోసం దుర్వినియోగమైన నిధులు అందులో 2001నుండి సురేందర్ అనే వ్యక్తి సేల్స్ మెన్ గా పనిచేస్తున్నట్లు జీతాలు తీసుకోవడం జరిగిందని కానీ ఆ వ్యక్తి చెన్నారావుపేట సొసైటీలో పని చేయడం లేదని తేలింది. మరి ఆ ఉద్యోగిపై జీతం డబ్బులు తీసుకున్నది






ఎవరు? చెన్నారావుపేట సహకార సంఘంలో అర్హత లేని రుణాలు 17 మందికి గాను 11 లక్షల 94 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు, చెన్నారావుపేట సహకార సంఘంలో ఒక్కొక్క రైతుకు 99000 మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.కానీ 12 మందికి గాను అధిక రుణం మంజూరు చేయడం జరిగింది. 12 మందికి గాను మూడు లక్షల 24 వేల రూపాయలు పెంచి ఇవ్వడం జరిగింది.గోదాముల నిర్మాణంలో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రాజపల్లె గోదాం నిర్మాణానికి 9 లక్షల 36 వేల రూపాయలు అదనంగా మరియు ముదిగొండ గోదాం కు 4 లక్షల ఇరవై వేల రూపాయలు అదనంగా ఖర్చు చేసినట్లు నిధులను వాడుకున్నారని, తెలవాలని ఇప్పటికీ మూడు నెలలు దాటిన ఈ సమస్యలపై అతిగతి లేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని లేదంటే రైతులచే ప్రజా ఉద్యమాలు చేయక తప్పదు అని అన్నారు.

